సాక్షి గుంటూరు

సోమవారం । 23 । అక్టోబర్ । 2023

I




మల్లేశ్వరుని సేవలో ఎంపీ అయోధ్య

పెదకాకాని: భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామిని ఆదివారం రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి దర్శించుకున్నారు. స్వామికి అభిషేకం, అమ్మకు కుంకుమ పూజలు చేశారు.



అమ్మకు నృత్య నీరాజనం

తెనాలి: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా బోసురోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి గుడిలో నృత్య గురువు చల్లా బాల త్రిపురసుంద రి శిష్యబృందం నృత్యనీరాజనం సమర్పించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 525.40 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

దుర్గాదేవిగా బాలచాముండేశ్వరి



అమరావతి: అమరావతి క్షేత్రంలో శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శ్రీబాల చాముండిక సమేత అమరేశ్వరాలయంలో ఆదివారం బాలచాముండేశ్వరి అమ్మవారిని దుర్గతులను రూపుమాపే దుర్గాదేవిగా అలంకరించారు. ఆశ్వీయుజ శుద్ధ అష్టమి ఉత్తరాషాడ నక్షత్రం దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా బాలచాముండేశ్వరి అమ్మవారు భక్తుల పూజలందుకున్నారు. సహస్ర కుంకుమార్చన, దేవిఖడ్గమాల, త్రిశల, లలితా సహస్ర నామార్చన, శ్రీచక్రార్చన పూజలు చేశారు. ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసురమర్ధని అమ్మవార్లకూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో, కోదండ రామాలయంలో దుర్గాదేవి అలంకారం చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో దుర్గాదేవిని దర్శించి పూజలు నిర్వహించారు.

నేడు పోలీస్ 'స్పందన' రద్దు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలో సోమవారం (ఈనెల 23న) జరగాల్సిన జగనన్నకు చెబుదాం (స్పందన) తాత్కాలికంగా రద్దు చేసినట్లు డీపీఓ కార్యాలయపు అధికార వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రభుత్వ సెలవు కావడంతో రద్దు చేశామని, జిల్లా ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలను ఇచ్చే శ్రీదుర్గాదేవి దర్శనంతో భక్తులు తరించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. సర్వశక్తిమయి, దివ్యరూపిణి అయిన దుర్గమ్మకు అవని జనులు జేజేలు పలికారు. సాయంసంధ్యా సమయాన ఆలయ ప్రాంగణంలో కళాకారులు అమ్మకు నృత్యాభిషేకం చేశారు. భక్తులు క్యూలైన్లలో ఇబ్బంది పడకుండా పోలీసులు, అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





కరుణించే కనకదుర్గ : నగరోత్సవంలో భక్తులను కటాక్షిస్తున్న దుర్గమ్మ (ఇన్‌సెట్) సాంస్కృతిక ప్రదర్శనలో కళాకారిణి నృత్య విన్యాసం

సంభవామి యుగే యుగే

- దుర్గాదేవిగా కటాక్షించిన అమ్మ
- ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం
- 1.20 లక్షల మంది సందర్శన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదేవి శరన్నవరాత్రుల్లో ఆదివారం దుర్గాదేవి అలంకారంలో అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి ప్రారంభమైన రద్దీ రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. మహార్నవమి, ఆదివారం కావడంతో రికార్డు స్థాయిలో 1.20 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రూ.500 టికెట్ క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి నాలుగు గంటలకుపైగా సమయం పట్టింది. సీపీ టీకే రాణా ఆలయ ప్రాంగణానికి చేరుకుని వీఐపీల పేరిట వచ్చే భక్తులను నియంత్రించారు. దీంతో క్యూలైన్‌లో భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు రెండు అలంకారాల్లో దర్శనమివ్వనున్నారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిషాసురమర్దనిదేవిగా, మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 11 గంటల వరకు శ్రీ రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల ముగింపు పురస్కరించుకుని సోమవారం ఉదయం 11 గంటలకు మహాపూర్ణాహుతి జరుగుతుంది.

పెరిగిన భవానీల రద్దీ

ఆదివారం నుంచి భవానీల రద్దీ పెరిగింది. తెల్లవారుజామున నగరానికి చేరుకున్న భవానీలు పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం క్యూలైన్‌లో ఇంద్రకీలాద్రికి చేరుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకుని కొండ దిగువకు చేరుకున్న భవానీలు మహా మండపం వద్ద ఇరుముడులను సమర్పించారు. సోమవారం నుంచి భవానీల రద్దీ మరింత పెరుగుతుందని ఆలయ అధికారులు, పోలీసులు అంచనా వేస్తున్నారు.

దుర్గమ్మకు విజయకీలాద్రి నుంచి సారె

చినజీయర్ ఆశ్రమం విజయకీలాద్రి నుంచి దుర్గమ్మకు సారెను అందజేశారు. త్రిదండి రామానుజ జీయర్ స్వామి అమ్మవారికి పట్టువస్త్రాలను అందజేయడానికి ఇంద్రకీలాద్రికి విచ్చేయగా, ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని సారెను ఆలయ అర్చకులకు అందజేశారు. పలువురు అధికారులు, న్యాయమూర్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఏపీఎస్‌పీఎఫ్ ఐజీ టి.వెంకటరామిరెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు తెప్పోత్సవం

దసరా ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శ్రీగంగా పార్వతి(దుర్గ) సమేత మల్లేశ్వర స్వామి వార్లు సోమవారం కృష్ణానదిలో విహరించనున్నారు. సాయంత్రం 5 గంటలకు పవిత్ర కృష్ణానదిలో హంస వాహనంపై ఆది దంపతులు మూడుసార్లు విహరిస్తారు. భక్తులకు కనువిందు చేస్తారు.

నేటి అలంకారాలు

- శ్రీమహిషాసురమర్దనిదేవిగా.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 12 గంటల వరకు
- శ్రీరాజరాజేశ్వరీదేవిగా.. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 11 గంటల వరకు





నేత్రపర్వం.. నగరోత్సవం

శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల నగరోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది. మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలోని యాగశాల నుంచి ఆది దంపతుల నగరోత్సవ సేవ ప్రారంభమైంది. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగింది. నగరోత్సవ సేవలో పలువురు భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కనకదుర్గ నగర్, రథం సెంటర్, వినాయకుడి గుడి మీదుగా నగరోత్సవం అమ్మ ఆలయానికి చేరుకుంది. అక్కడ ఆది దంపతులకు ప్రత్యేక పూజలు చేశారు.

మాతా.. కరుణిం'చండీ'



అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి చండీ కల్యాణం వైభవంగా నిర్వహించారు. తొలుత అమ్మకు, స్వామికి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించి ఆలయంలోని వెంకటాద్రినాయుని మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామిని ఉంచి ఆలయ అర్చకులు కౌశిక చంద్రశేఖర శర్మ యాజ్ఞిక పర్యవేక్షణలో ఆలయ అర్చకులు విఘ్నేశ్వరపూజ, రక్షాబంధనం, పుణ్యాహవాచనం, కన్యాదానం, శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు చండీ కల్యాణ విశిష్టతను వివరించారు. మహర్నవమి రోజు చండీ కల్యాణాన్ని వీక్షిస్తే బాధలు తొలగిపోతాయని చెప్పారు.

డెప్యూటీ కలెక్టర్ల బదిలీలు

గుంటూరు వెస్ట్ : రాష్ట్ర వ్యాప్తంగా 83 మంది డెప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు అధికారులకు స్థాన చలనం కలిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీఈఓగా ఎన్వీబీఎస్ వసంత రాయుడు బదిలీపై పోస్టింగ్ పొందారు. ఆయన ప్రస్తుతం అమలాపురం ఆర్డీఓగా పని చేస్తున్నారు. డెప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న ఎ.లక్ష్మీకుమారి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా, పల్నాడు జిల్లా సివిల్ సప్లైస్ డెప్యూటీ కలెక్టర్‌గా బి.గ్లోరియా, గుంటూరు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా బి.పెంచల ప్రభాకర్, గుంటూరు ఆర్డీఓగా పని చేసిన ఎం.ప్రభాకర్‌రెడ్డి గుంటూరు డీటీడబ్ల్యూవోగా నియమితులయ్యారు. అదే విధంగా మెప్మా పీడీగా కె.వెంకటేశ్వర్లు, గుంటూరు మైనార్టీ సంక్షేమాధికారిగా బి.నారాయణ పోస్టింగ్ పొందారు.

విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

గుంటూరు రూరల్: నగర శివారుల్లోని గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్డులో నూతనంగా నిర్మించిన విజయశ్రీ ఆసుపత్రిని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన పద్ధతులతో, అన్ని విభాగాల సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల బృందంతో హాస్పిటల్‌ను నిర్మించడం అభినందనీయమని తెలిపారు. ఎమ్మెల్యే మేకతోటి సుచరిత మాట్లాడుతూ ప్రముఖ శస్త్రచికిత్స వైద్యనిపుణులు, ఆసుపత్రి ఎండీ డాక్టర్ ఎం. ప్రసన్నకుమార్ పాలంకి నాయకత్వంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల బృందంతో విజయశ్రీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు మద్దాలి గిరిధర్‌రావు మాట్లాడుతూ రోగులకు ఉత్తమ సేవలు అందిస్తూ, నాణ్యమైన వైద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారు వెంకటరోశయ్య మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపును పొంది, ఆసుపత్రి అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ వైద్యానికి మరోపేరుగా ఈ ఆస్పత్రి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఆస్పత్రి సీఈఓ కందుల గౌతమి, డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, వై.వి.ఆంజనేయులు, ఉగ్గిరాల సీతారామయ్య పాల్గొన్నారు.

లీలా కార్తికేయ హాస్పిటల్ ప్రారంభం



హాస్పటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ గ్రంధి అరవిందం, పక్కన డాక్టర్ వేమూరి నాగశంకర్

గుంటూరు మెడికల్: గుంటూరు కొత్తపేట శివాలయం ఎదురుగా ఉన్న వీధిలో సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ వేమూరి నాగశంకర్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి వైద్య ప్రమాణాలతో నూతనంగా నిర్మించిన లీలా కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గ్రంధి అరవిందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రోగుల జీవన ప్రమాణాలు పెరిగేలా వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని చెప్పారు. డాక్టర్ నాగశంకర్ ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయమని కొనియాడారు. హాస్పిటల్స్ నిర్వాహకుడు డాక్టర్ వేమూరి నాగశంకర్ మాట్లాడుతూ ఎంఆర్ఐ స్కానింగ్ అంటే ప్రజల్లో ఉన్న భయాలు, అపోహలు తొలగించేందుకు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా గుంటూరులోని తమ హాస్పిటల్‌లో ఓపెన్ ఎంఆర్ఐ వైద్య పరికరాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. అన్ని కంపెనీల ఇన్సూరెన్స్‌లు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు తమ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీ న్యూరోసైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.విజయ, ఆధ్యాత్మిక గురువు మేళ్ల చెరువు సుబ్రహ్మణ్యం, సీనియర్ రేడియాలజిస్ట్, మస్కులోస్కెలిటల్ రేడియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ వేమూరి నాగవరప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు, డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్‌మోహన్, గుంటూరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీటీకె రెడ్డి, డాక్టర్ టి.చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ ధూళిపాళ్ల మురళి, డాక్టర్ జె.నరేష్‌బాబు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యకుమారి, విజయవాడ జడ్జి పి.ఆదినారాయణ, రిటైర్డ్ తహసీల్దార్ కొడాలి వెంకట సుబ్బారావు, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ పి.సుబ్రహ్మణ్యం, శివాజీబాబు, కొరల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీవీఐటీలో వృత్తినిపుణుల కోసం నూతన కోర్సులు

పెదకాకాని: ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆమోదంతో వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వృత్తి నిపుణుల(వర్కింగ్ ప్రొఫెషనల్స్) కోసం మూడేళ్ల ఇంజినీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. మండలంలోని నంబూరు వీవీఐటీ కళాశాలలో ఆదివారం మాట్లాడారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ మూడు విభాల నుంచి 90 మంది విద్యార్థులకు ప్రవేశాలు లభించే విధంగా ఏఐసీటీఈ ఆమోదం లభిందన్నారు. ఈ కోర్సుల ద్వారా అన్ని రంగాలపై ప్రభావం చూపుతున్న ఆధునిక నైపుణ్యాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వృత్తి నిపుణుల కొరకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని వివరించారు. నూతన కోర్సుల ద్వారా బీఎస్సీ మాథ్స్, పాలిటెక్నిక్ డిప్లొమో పట్టా పొందిన వర్కింగ్ ప్రొఫెషనల్స్ తమ ఉద్యోగాన్ని వదులుకోకుండా ఇంజినీరింగ్ డిగ్రీని పొందవచ్చన్నారు. గుర్తింపు పొందిన సంస్థలు గానీ పరిశ్రమల్లో పనిచేసే నిపుణులకు ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించడానికి మంచి అవకాశమని చెప్పారు. అర్హత ఉన్న విద్యార్థులు కళాశాలను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రవేశాల కోసం ఎన్.కళ్యాణ్‌శ్రీనివాస్(09849542336)ను సంప్రదించవచ్చని తెలిపారు.

నేత్ర సమస్యల పరిష్కారానికి 'బజరంగ్ నేత్ర జ్యోతి'

- ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ
- మంచాల, తోట్లపాలెం, శ్రీరంగపురంల్లో వైద్య శిబిరం
- 423 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ



సంక్షేమాంధ్ర రథసారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్లకార్డులు చేబూని నేత్ర జ్యోతి వైద్య శిబిరానికి వచ్చిన గ్రామస్తులతో బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ



దివ్యాంగుడిని వైద్య శిబిరానికి తోడ్కొని వస్తున్న అంబటి మురళీకృష్ణ

మంచాల(చేబ్రోలు): నేత్ర సమస్యలు ఉన్నవారు జీవితాలను చిమ్మ చీకట్లో ఈడుస్తున్నారని, వారి అసౌకర్యాన్ని, ఇబ్బందికర పరిస్థితుల్ని అధ్యయనం చేసిన తరువాత బజరంగ్ నేత్ర జ్యోతి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం మంచాల గ్రామంలో ఆదివారం మంచాల, శ్రీరంగపురం, తోట్లపాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరాన్ని అంబటి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంటికే ఆరోగ్యం- జగనన్నతో సాకారం అనే నినాదంతో రైతులు, రైతు కూలీలు, వెనుకబడిన వర్గాలు, ఎస్సీలు, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు అండగా బజరంగ్ ఫౌండేషన్ నిరంతరం కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేదల ముంగిటకే సంక్షేమ పథకాలు, వైద్య సేవలు వలంటీర్ల ద్వారా సమగ్ర సేవల కార్యాచరణను తీసుకెళ్తూ వారి కుటుంబాలను అన్ని విధాల అభివృద్ధి లోకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో ఏ విధంగానైతే రాష్ట్ర ప్రభుత్వం పేదల ముంగిటికే సంక్షేమ పథకాలను తీసుకువెళుతుందో అదే విధంగా బజరంగ్ ఫౌండేషన్ కూడా చేపట్టిన జగన్నామ సంక్షేమ సంవత్సరం సేవా కార్యక్రమాల పరంపరను కూడా పేదల ముంగిటికే తీసుకువెళుతున్నట్లు వివరించారు. నేత్ర జ్యోతి శిబిరాలకు రెండు రోజులు ముందుగానే మూడు గ్రామాల్లో బజరంగ్ బృందం ఇంటింటికి వెళ్లి నేత్ర సమస్యలు ఉన్న వారిని సాదరంగా ఆహ్వానించటం జరిగిందన్నారు. మంచాలలో నిర్వహించిన నేత్ర జ్యోతి వైద్య శిబిరంలో 423 మందికి నిపుణులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. కళ్ల జోళ్ల ఆవశ్యకతను గుర్తించిన వారికి వచ్చే ఏడు పనిదినాలలోగా వ్యక్తిగత కళ్లజోళ్లను సిద్ధం చేసి, ఇదే మంచాల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం ద్వారా వారికి అందజేయటం జరుగుతుందని వివరించారు. ట్రికాన్ క్లినిక్స్, గుంటూరు వారి సహకారంతో గ్రామంలోని 65 మందికి ఫిజియోథెరపి సేవలు అందించారు. కార్యక్రమంలో బజరంగ్ సామాజిక సేవా విభాగం బృందం సభ్యులు పాల్గొని వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని శిబిరంలో వైద్య పరీక్షలు జరిపించారు. గ్రామంలో ప్రత్యేక ఆటో సదుపాయాన్ని కల్పించి, శిబిరానికి వచ్చే వారి రాకపోకలకు ప్రయాణ ఏర్పాట్లను కూడా బజరంగ్ బృందం సమర్థంగా నిర్వహించింది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- AP ఓపెన్ స్కూల్ నందు డైరెక్ట్ 10th, ఒకే సం॥ లో ఇంటర్‌లో ప్రవేశానికి ఆఖరి అవకాశం 30-10-2023. సంప్ర॥ శ్రీ సత్యసాయి కాలేజీ, 4/18, బ్రాడీపేట, గుంటూరు ☎ 9348446079
- డిగ్రీ (BA, B.Com, BBA, B.Sc) తప్పినవారికి డైరెక్ట్‌గా డిసెంబర్-2023లో జరుగు పరీక్షల ద్వారా పూర్తి చేసుకునే అవకాశం. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి కూడా మంచి అవకాశం. 7386406839

REAL ESTATE

- శ్రీ భ్రమరాంబపురం కాలనీ & మల్లి ఖార్జునపురం కాలనీ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & జనచైతన్య వెంచర్‌లో ఉన్న ప్లాట్స్ అ/కొ. Cell: 9848986831

FLAT FOR SALE

- గుంటూరు, అమరావతిరోడ్, గోరంట్ల, సాయి బాబా టెంపుల్ ప్రక్క లైన్. RK సాయి సౌధ అపార్ట్‌మెంట్ తూర్పు ఫేసింగ్‌లో 1020చ.అ 2BHK ఫ్లాట్ అమ్మబడును. రెడీ టు ఆకుపై 9177649780

PLOT FOR SALE

- 22సెంట్లలో రెండేళ్ళ పెరిగిన 90 ఎర్ర చందనం మొక్కలతో యూనిట్ కొనుగోలుతో దసర నవరాత్రి కి బీసీ సీసీ ఎదుగని బంపర్ ఆఫర్ కలదు. ఈ అవకాశం మొదటి 9మందికి మాత్రమే. 9182427784
- 22సెంట్లు 8లక్షలకే దసరా ఆఫర్‌గా రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఒకే పెట్టుబడిపై 3 ఆదాయాలు+ప్రాపర్టీ అద్దంకి దగ్గరలో అవకాడో, మహాగని, శ్రీగంధం 5సం॥ నుండి లక్షలలో ఆదాయం. 9490517066
- 500 గజాలు నార్త్ ఫేసింగ్ గోరంట్ల హౌసన్న మందిర్ పెట్రోల్ బంక్ ప్రక్కన మెయిన్‌రోడ్ నుండి 5వ నంబర్ బిట్ (కొలతలు 79&57) స్థలాలు, ఐండి విద్యుదల్. ఫోన్: 96663 13007, 99851 53208
- 22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో 4 సం॥గల ఎర్రచందనం మొక్కలతో పూర్తి డెవలప్‌మెంట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ ☎ 79010 92222.
- దసరా Spl Offer : రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. ఎర్రచందనం @ అద్దంకి 22 సెంట్స్ 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ.7 లక్షలు మాత్రమే. ఫోన్: 89781 62222
- మేదరమెట్లలో 160 ఎకరాల మెగా గేటెడ్ గజం 5900, హౌస్ 33 లక్షలు. అద్దంకి దగ్గర 22 సెంట్లు 96 శ్రీగంధం, మహాగని, అవకాడో 3 సం॥ మొక్కలు 6.5 లక్షలు. ☎ 99904 51999

SERVICES

- మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగినా / 10th, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు ☎ 9849185616
- వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్థులకు, వ్యాపారస్థులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9034053557

BUSINESS OFFER

- ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 7015828102

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ☎ 91699 22299
- బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర॥ 7416484247

WANTED

- బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoadvtjobs@gmail.comకు పంపగలరు.
- సబ్ డీలర్స్ కావలెను. భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన 3 వీలర్ ఆటోకు సంబంధించి తెనాలి, రేపల్లె, బాపట్ల, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మాచర్ల, మంగళగిరిలో డీలర్స్ కావలెను. 9246480889
- విజయవాడ, తెనాలిలోని SBS మాడ్యులర్ కిచెన్, ఇంటీరియర్స్ నందు వర్క్ చేయుటకు 2 వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీడీ రిసెప్షనిస్ట్ కావలెను. సం: 9949445899, 7396223698
- Wanted trained experienced and graduate Lady Teachers, Tutors for LKG to 7th class. Shiny kids, Vidya nagar, Guntur ☎ 8790445999
- Wanted Teachers upper school, Telugu / Social / Science, Lower school Maths and early childhood, supporting staff ☎ 80195 35068 E-Mail: prasana@moriahschool.com
- నరసరావుపేటలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురు Tea వనమ్ Tea స్టాల్ నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. 8గం॥ డ్యూటీ, జీతం: 11000/- మరియు సీనియర్ ఫాస్ట్‌ఫుడ్ మాస్టర్ కావలెను. 9000626464
- Wanted Female Computer Operator, Hospital Billing Experience Female B.Pharmacist /D.Pharmacist Male Nursing staff, House keeping staff. 9030213662, 6302848852
- గుంటూరు సిటీలోని సంజీవి హాస్పిటల్ నందు కంప్యూటర్ ఆపరేటర్ ICU నర్సింగ్ స్టాఫ్, Emergency (ER) Team, ANM Staff, వార్డు స్టాఫ్, ఫార్మసిస్ట్ HR, ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. జీతం + వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ ☎ 9032665544
- ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌లో పనిచేయుటకు అనుభవం కల ఎడిటర్స్, ఫొటో షాప్ డిజైనర్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ 9502895493
- ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థనందు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను.అ:10th ఆపైన, వ:18-35సం॥ జీతం:12000 ☎ 7569525896, 7004197266
- పెదకాకాని(మం), తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను.డ్యూటీ 12గం॥లు,జీతం: 12వేలు.అ:10th 2 పెంపులు కలవు ☎ 6302258056, 7286909727
- గుంటూరు పట్టణములో ఎ.టి అగ్రహారము నందు గృహములో ఉండుటకు వాచ్‌మెన్ కుటుంబముతో కావలెను. వయస్సు: 25సం॥ నుండి 50 సం॥ల లోపు ఉండవలెను. 8500482999
- ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్ యొక్క పిడుగురాళ్ళ, చిలకలూరిపేట మరియు పొన్నూరు, జగ్గయ్యపేట బ్రాంచెస్ నందు పనిచేయుటకు BDS మరియు MDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన శాలరీ మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి. Cont: 9966782031, 9966108455
- తెనాలి లోకల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు ఆడ/మగ కావలెను. 12 గం॥ డ్యూటీ జీతం: 12000/- అర్హత: 10th. ☎ 9666228570 / 9493648570
- తెనాలిలో గల ప్రముఖ జ్యూయలరీ షాపు నందు పనిచేయుటకు సేల్స్ MEN & WOMEN కావలెను. జీతం 12వేలు+ బెనిఫిట్స్ వయస్సు 21 To 35. గ్రాడ్యుయేట్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. ☎ 8712692654.
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు అపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926.
- టీమ్ లీడర్స్ కావలెను. సొంత గ్రామం, మండలాల్లో ఫోన్, ఇంటర్నెట్ ద్వారా మంచి ఆదాయం. ఇన్సెంటివ్స్ + బోనస్. వ॥ 20. టీం వర్క్, కంపెనీ డెవలప్‌మెంట్కి ☎ 83418 68943
- ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ☎ 91608 35559, 78158 35561
- రామకృష్ణ గ్రూప్ (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ☎ 92814 52828, 92814 52833
- ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో 1) అసిస్ట్ సెక్యూరిటీ ఆఫీసర్, (Ex. మ్యాన్ JCO ర్యాంక్) 2) హెడ్ గార్డ్స్ 3) సెక్యూరిటీ గార్డ్స్ జగ్గయ్యపేట, కోదాడ పరిసర ప్రాంతాలలో గల సిమెంట్స్ ప్లాంట్‌లో పని చేయడానికి కావలెను. మంచి జీతం+వసతి ఉచితం. డ్యూటీ. 28 రోజులు. ఫోన్ : 9000494238, 9492889462
- ప్రముఖ కంపెనీలో జిల్లా/మండలాల వారిగా పనిచేయుటకు కో ఆర్డినేటర్లు కావలెను. Sal: 20,000 ఆపైన, Send Resume వాట్సాప్. ☎ 7330552222.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాం. ప్రకటనదారు తెలిపే రేటు క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.